క్లుప్తంగా

సీఎం జగన్ పాలనలో ముస్లింలకు మేలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ నాయకులు

కాళ్ల: ముస్లీం మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్ అన్నారు. హర్ దిల్ మే వైఎస్సార్ కార్యక్రమం దొడ్డనపుడి గ్రామంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జహంగీర్ మాట్లాడుతూ మైనారిటీలకు ఈ నాలుగేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మైనార్టీలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ జానీ, షేక్ రహమతుల్లాషా, షేక్ ఉమెన్, షేక్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌పై శిక్షణ ప్రారంభం



వీఎస్‌కే కళాశాలలో నిర్వహించే స్కాలర్ షిప్ టెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని వీఎస్‌కే డిగ్రీ కళాశాలలో సోమవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వబిలిశెట్టి పట్టాభిరామయ్య మాట్లాడుతూ కళాశాలలో వారానికి మూడు రోజులపాటు ఏపీపీఎస్సీ, గ్రూప్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. అలాగే ఈ నెల 18న ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సుమారు రూ.3 లక్షలు స్కాలర్‌షిప్‌లుగా అందిస్తామన్నారు. ప్రిన్సిపాల్ ఏవీ రమణ, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ కె.నవీన్, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలన



స్కూల్లో వంటకాలను పరిశీలిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: విద్యార్థులకు చదువుతో పాటు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మధ్యాహ్న భోజన పథకం జిల్లా కో–ఆర్డినేటర్ కె.కృష్ణారావు అన్నారు. భీమవరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ (పీఎస్‌ఎం) గరల్స్ హైస్కూల్లో సోమవారం మధ్యాహ్నం భోజన పథకం వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సుధారాణి, విద్యా కమిటీ చైర్మన్ జోత్స్న, నాగసరోజ పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

పాలకోడేరు: విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. సోమవారం మొగల్లు ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుకలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డురాకూడదన్న ఉద్దేశ్యంతో అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో పేద కుటుంబాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునేందుకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. మన బడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేశారని పీవీఎల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిగురుపాటి జయంతి మాణిక్యాలరావు, జెడ్పీటీసీ పెద్దిశెట్టి లక్ష్మీతులసిసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు పెన్మత్స వెంకటలక్ష్మీ, కాటూరి శాంత కుమారి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు (బాబు), గ్రామపార్టీ అధ్యక్షుడు పంపన శ్రీను, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, మంతెన బాపిరాజు, పెన్మత్స నాగరామకృష్ణంరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, వీరమల్లు అశోక్, శివకోడు హనుమంతరావు, పాలా రాధాకృష్ణ కటిక శ్రీదేవి, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, కడిమి కుమార్ కే దాసు, గోడి భూషణం, మైలాబత్తుల వెంకటరావు, రామాంజనేయ రాజు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు త్రినాధ రావు, ఉపాధ్యాయులు భీమన్న తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో మెడికల్,



మొగల్లు ఏఎస్సార్ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేస్తున్న పీవీఎల్

సాఫ్ట్‌వేర్ హబ్‌లుగా ఆంధ్రప్రదేశ్

ఆకివీడు: రాష్ట్రంలో విద్యా రంగంలో చేపట్టిన విప్లవాత్మక మార్పులతో భవిష్యత్‌లో మెడికల్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ హబ్‌లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచానికే తలమానికంగా నిలుస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజే విద్యా పండుగను విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన విద్యా కానుక కిట్లను సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ విద్యా రంగంలో సమూల మార్పులు చేపట్టి, ప్రగతి పథంలో పాఠశాలల్ని, అద్భుత ఫలితాల దిశగా విద్యార్థుల్ని తయారు చేస్తున్నారని చెప్పారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ జగన్ మావయ్య వల్లే ప్రభుత్వ పాఠశాలల్లో నూతన పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. మీ భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న జగన్ మావయ్యకు మద్దతు పలికే విధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఎంఈఓ ఏ.రవీంద్ర అధ్యక్షత వహించగా, నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వార్డు కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నెల్లి సతీష్, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, నంద్యాల సీతారామయ్య, అంబటి రమేష్, ఎస్కే. హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు వేలూరి సీతారామయ్య, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పెదకాపవరం జెడ్పీ స్కూల్‌లో ఎంపీపీ కఠారి జయలక్ష్మీ విద్యా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం కాళహస్తేశ్వరుడు, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, పాతపాటి శ్రీనివాసరాజు, ఆదాం, పేరెంట్స్ కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యారంగంలో అగ్రగామిగా ఏపీ

ఉండి: విద్యారంగంలో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం పాఠశాలలు తెరచిన మొదటి రోజునే జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పీవీఎల్ యండగండిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడు మన ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యాను కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి, సర్పంచ్ గోగుల మండ చినకృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, వేణు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా ప్రోత్సాహకుడు సీఎం జగన్

కాళ్ల: విద్యకు ప్రొత్సాహాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఏలూరుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణ రాజు,దాట్ల భద్రిరాజు, పచ్చిగోళ్ల శ్రీను, బంద్రెడ్డి ఆది, కొండా రమణ, పోతుల జేమ్స్ పడమటి సతీష్, దివ్వెల నాగరాజు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకివీడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు



యండగండి ప్రభుత్వ హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



కాళ్ల మండలం ఏలూరుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్ నరసింహరాజు

నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం

భీమవరం అర్బన్: మండలంలోని రాయలం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ విద్యుత్ లైన్లపై చెట్లకొమ్మలు, వార్షిక మరమ్మతుల నిమిత్తం పలు గ్రామాలలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ సోమవారం తెలిపారు. కొమరాడ రోడ్, గొర్లమూడి, కొమరాడ, అనాకోడేరు, తుమ్మగొప్పి, ఈలంపూడి గ్రామాలతో పాటు అనాకోడేరు, కొమరాడ ఇండస్ట్రీయల్ లైన్లకు ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు, పెదగరువు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వెంప, శ్రీరామపురం, శివన్నారాయణపురం గ్రామాలకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైకియాట్రిస్ట్ రమణారావుకు మెడాలియన్ అవార్డు

భీమవరం (ప్రకాశంచౌక్): శాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా)లో గత నెల 22న అమెరికన్ సైకియాట్రిక్ అసోసియేషన్ సదస్సులో భీమవరానికి చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ జీవి రమణారావుకు మెడాలియన్ అవార్డు అందించారు. మానసిక వైద్య శాస్త్రంలో గత 35 ఏళ్లుగా వివిధ రంగాల్లో అందించిన సేవలకు గాను, 9 రంగాల్లో చేసిన సేవలకు ఈ గౌరవ అవార్డును అందించారని తెలిపారు. రమణారావును ఐఎంఏ భీమవరం సీనియర్ సభ్యులు డాక్టర్ యిర్రింకి సూర్యనారాయణరావు, అధ్యక్షుడు బాల కృష్ణంరాజు, సెక్రటరీ శంకర్ కుమార్‌వర్మ, ఇండియన్ సైకియాట్రిస్ట్ సొసైటీ అధ్యక్షుడు ప్రభాకర్, సెక్రటరీ జీవీఎస్ మూర్తి, శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అభినందనలు తెలిపారు.

కేజీఆర్‌ఎల్‌లో మూడు కొత్త కోర్సులు ప్రారంభం

సాక్షి, భీమవరం: పట్టణంలోని కేజీఆర్‌ఎల్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి మూడు కొత్త కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ చెప్పారు. సోమవారం వివరాలను విలేకరులకు తెలిపారు. జెడ్‌ఎఫ్‌సీఎస్, ఎంఎస్‌సీఎస్, ఐఎఫ్ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. స్టాటిటిక్స్ వల్ల ఫైనాన్షియల్ ప్లానింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధునిక సాంకేతిక విజ్ఞానం ద్వారా కొత్త యాప్‌లను సృష్టించి విద్యార్థులు మేథో శక్తి పెంపొందించుకోవచ్చునన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మెంటే రామ్‌మనోహర్, పీజీ డైరెక్టర్ తోట రామ్మూర్తి, ప్రిన్సిపాల్ మెంటే హరనాథ్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ఠ

ఉండి: మండలం మహదేవపట్నంలో పునఃనిర్మాణం చేపట్టిన కోదండ రామాలయాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమంలో పాల్గొని సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పుస్తకాలతో విజ్ఞానం

ఉండి: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, సర్పంచ్ కమతం సౌజన్య అన్నారు. సోమవారం ఉండి గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలు నిర్వహించారు. 35 రోజుల వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎంపీపీ, సర్పంచ్, వెటర్నరీ జేడిఏ వెంకటేశ్వరరావు సంయుక్తంగా బహుమతులు అందజేశారు. కమతం బెనర్జీ, నల్లా విజయలక్ష్మీ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి చల్లా సత్యకృష్ణకిరణ్‌ప్రసాద్, గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల నిర్మూలనకు పాటుపడాలి

సాక్షి, భీమవరం: బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆర్డీవో దాసి రాజు పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పిలుపు మేరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశంచౌక్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ రంగంలో బాలకార్మికులు పనిచేస్తున్నా గుర్తించి వారి వికాసానికి పాటుపడాలన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, హోటల్స్, ఆక్వా రంగం, తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించడానికి ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 14 ఏళ్లలోపు బాలలు బడి బయట ఉండడానికి వీల్లేదని రాజు స్పష్టం చేశారు. జిల్లా కార్మిక శాఖాధికారిణి ఎ.లక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జూన్ ఒకటో తేదీ నుంచి నెలాఖరు వరకు బాల కార్మికుల నిర్మూలనకు పెద్ద ఎత్తున చర్యలను చేపట్టినట్లు చెప్పారు. దీనిలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి వివిధ ప్రదేశాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. గత పది రోజులుగా చేపట్టిన తనిఖీల్లో 20 మంది బాలబాలికలను గుర్తించి సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నామన్నారు. ప్రమాదకర ప్రదేశాలలో బాలలతో పని చేయిస్తే రెండేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రకాశం చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, తహసీల్దార్ రవికుమార్, ప్యానల్ లాయర్ ఎన్.సుధీర్, చెరుకువాడ రంగసాయి, బీవీ బాలసుబ్రహ్మణ్యం, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్మిక శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



భీమవరంలో బాలకార్మికుల నిర్మూలన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్డీవో రాజు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శంకుస్థాపన
- ఆలయానికి ఎమ్మెల్యే గ్రంధి రూ.10,33,334 విరాళం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న పురాతన దేవాలయమైన శ్రీసీతా రామలింగేశ్వరస్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి సోమవారం ఉదయం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మందారపు శ్యామ్‌సుందరబాబు, భాగ్యలక్ష్మి దంపతులు శంకుస్థాపన చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో కూడా దైవ చింతన ఉండాలని, దైవభక్తితోనే మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. పురాతన దేవాలయమైన శ్రీసీతా రామలింగేశ్వరస్వామి దేవస్థానం పునర్ నిర్మించుకోవడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను ఆలయ పాలకవర్గం ఘనంగా సత్కరించారు. కాగా ఇటీవలే ఈ దేవాలయ పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు రూ.10,33,334 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రుద్రరాజు ఫణి రామకిషోర్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు, జాతీయ బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్, భోగిరెడ్డి హనుమాన్, చెల్లబోయిన సూర్యప్రకాష్, నొడగల జోగారావు, కొమ్ము శ్రీనివాస్, పులపర్తి నాగమణి, అన్నపూర్ణ దేవి, నరసింహారావు, సత్యవతి, భూపేంద్ర శివ, కోడె యుగంధర్, ఈవోలు తోట శ్రీనివాస్, దండు కృష్ణంరాజు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు

భీమవరం అర్బన్: విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామినాయుడు (పెద్దబ్బు) అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరేటి వీరాస్వామినాయుడు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు సర్కారు పాఠశాలలను అభివృద్ధి చేయలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే సర్కారు పాఠశాలలను నాడు– నేడు ద్వారా వేల కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. ఎంపీటీసీ ఆరేటి వాసు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడ్డు తాతాలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

వీరవాసరం: జగనన్న విద్యా కానుక(జెవికె) కిట్లను సోమవారం ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల కేంద్రమైన వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణితివాడ, మత్స్యపురి, తోలేరు, దూసనపూడి, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి ,బలుసు గొయ్యలపాలెం, నవుడూరు, అండలూరు తదితర గ్రామాల్లోని పాఠశాలలోని విద్యార్థులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండా జయప్రకాష్ నాయుడు, వీరవల్లి దుర్గాభవాని, గూడూరు ఓంకారం, చికిలే మంగతాయారు, గడ్డం భారతి, దాసరి మాణిక్యాలరావు, సైదు శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాసరావు, దాసరి మహాలక్ష్మి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తుందుర్రులో స్కూల్‌లో విద్యా కానుక కిట్లను అందిస్తున్న దృశ్యం

మొగల్లు ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎంపీడీఓకు ఫిర్యాదు

పాలకోడేరు: మొగల్లు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ఇందుకు బాధ్యుడైన ఫీల్డ్ అసిస్టెంట్ ఎ దుర్గాప్రసాద్‌ను తొలగించాలని పాలా చక్రధరరావు తదితరులు పాలకోడేరు ఎంపీడీఓ నూకల మురళి గంగాధరరావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేసేందుకు కొంతమందికి జాబ్ కార్డులు ఇచ్చారని, అయితే కొంతమంది పనులకు వెళ్ళని వారి ఖాతాల్లో కూడా నగదు జమ అవుతున్నాయని కొద్ది రోజుల క్రితం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. వెంటనే దుర్గాప్రసాద్ పై విచారణ జరిపించి తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై విచారణ చేయిస్తామని ఎంపీడీఓ తెలిపారు.

అమ్మవార్లకు గ్రామోత్సవం

వీరవాసరం: రాయకుదురులో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ మహాలక్ష్మి, పోతురాజు స్వామివార్ల ఆషాడ మాస జాతర మహోత్సవాల్లో భాగంగా రాయకుదురు సోమవారం అమ్మవార్లను పూరిపాకకు తీసుకువచ్చారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలతో బాణసంచా కాల్పుల మధ్య గ్రామోత్సవం చేపట్టారు. ఆలయ ఈఓ పులగం వేణుగోపాలరావు, సర్పంచ్ గడ్డం భారతి, గెడ్డం భాస్కరరావు, ఏలూరి సూర్యనారాయణ, చింతపల్లి ప్రసాదు, పోలిశెట్టి నాగులు, మల్లుల ఏసుబాబు, పి.శివన్నారాయణ, కేత నరసింహారావు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవాలి

వీరవాసరం: సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం కట్టావారి వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని సోమవారం ఆయన మాట్లాడారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక హోమాలను, పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గూడూరు ఓంకారం, గూడూరి ఉమాబాల, గొలగాని సత్యనారాయణ, పేరిచర్ల విజయ నరసింహరాజు, వీరవల్లి కనకమహాలక్ష్మి, వీరవల్లి రాధాకృష్ణ, గుబ్బల శ్రీనివాసు పాల్గొన్నారు.

నేటి నుంచి వలంటీర్ల దరఖాస్తుల స్వీకరణ

ఆకివీడు: మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఈ నెల 13వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీఓ బండారు వాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మండలంలోని చినకాపవరం ఒక పోస్టు, అయిభీమవరం ఒకటి, ఆకివీడు నగర పంచాయతీలో 8 వలంటీరు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

విద్యాకానుక కిట్ల పంపిణీ

పాలకోడేరు: కోరుకొల్లులో జగనన్న విద్యాకానుక కిట్లను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంతెన యోగీంద్రకుమార్ (బాబు) పంపిణీ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా రూ.15 వేలు తల్లుల ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. విద్యా కమిటీ చైర్మన్ మిండాలా అమ్ములు, వైస్ చైర్మన్ బక్కే మేరీ, ప్రధానోపాధ్యాయుడు వరప్రీణ, జయరాజు, చంద్రకళ, ఏబి విజయభారతి, సీహెచ్ మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

అసభ్య ప్రవర్తన పై కేసు నమోదు

పాలకోడేరు: వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామానికి చెందిన జగదీష్ సాయి హనుమాన్ అనే వ్యక్తి తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్సై సత్యనారాయణ సోమవారం కేసు నమోదు చేశారు. పెన్నాడ గ్రామానికి చెందిన మహిళ శృంగవృక్షం రైల్వే గేట్ సమీపంలో ప్రతి రోజు పువ్వుల వ్యాపారం చేస్తుంటారు. దుకాణం వద్దకు వెళ్లిన జగదీష్ సాయి హనుమాన్ అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై తెలిపారు.

ఎంపీడీవోగా వెంకటలక్ష్మి బాధ్యతల స్వీకరణ

భీమవరం అర్బన్: భీమవరం ఎంపీడీఓగా కె.వెంకటలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో బుట్టాయిగూడెంలో పనిచేసిన వెంకటలక్ష్మి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా సూపరింటెండెంట్ రామచంద్రప్రభు బాధ్యతలు నిర్వహించారు. వెంకటలక్ష్మికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.